కవిత్వం

# మానేరు గల గల



వారాల ఆనంద్

# మానేరు గలగల

## సాహిత్య వ్యాసాలు




**వారాల ఆనంద్**



**తెలంగాణ రచయితల సంగం**

తెలంగాణ రాష్ట్రం

# MANERU GALA GALA - I

Litarary articles

(Profiles Articles of Writers
related to Karimnagar Dist)

By ***VARALA ANAND***
@ **Indira**

First Edition : 21-08-2014

Cover &
Inner Painting : Annavaram Srinivas

Cover & DTP : Rela Graphics, Karimnagar
Cell : 9247145373

**PUBLISHED BY** : Telangana Rachayithala Sangham

**FOR COPIES** : V. Indira Rani
H.No. 8-4-641, Hanuman Nagar,
Karimnagar-505 001.

Printed at :

**Rs. 75/-**

# అనుసరించవలసిన తొవ్వ

తెలంగాణలో సహజ సంపద పుష్కలమైనట్లే సాహిత్య సంపద కూడా పుష్కలం. చరిత్రలో గోదావరినదీ నాగరికతకు ప్రతీక అయిన కరీంనగర్ ప్రాంతం సాహిత్య సృజనలో సైతం కాలం పొడుగూతా అగ్రభాగాన నిలబడుతూ వచ్చింది. సాహిత్య రంగంలో నిరంతరం విశేషాల్ని ఆవిష్కరించింది. పలుకులో పాటలో పద్యంలో వచనంలో అన్ని రూపాల్లో ప్రాంత జీవన పరిమళాలను విస్తారంగా వెదజల్లింది.

తెలుగునేలకే ఊపిరిలూదిన శిఖర చరిత్ర కరీంనగర్‌ది. అయినా తెలుగు ప్రధాన స్రవంతి చరిత్రలో చెప్పుకోదగిన స్థానం పొందలేదు. ఆధిపత్య చరిత్ర ఒత్తిడి కింద అణగారి పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎట్లా ఉనికిని కోల్పోయిందో, వనరులు కోల్పోయిందో, విస్మరణకు లోనయిందో కరీంనగర్ పరిస్థితీ అంతే. సంపద పంచినా, సాహిత్యం సృష్టించినా చలామణిలో ఉన్న తెలుగు చరిత్రలో అన్ని విధాల ఆస్తిత్వం కోల్పోయింది. ఈ పట్టణానికి, ఈ ప్రాంతానికి, ఇక్కడి సాహిత్యానికి విశాలాంధ్ర వీధుల్లో సముచిత స్థానం లభించలేదు. అదొక విషాదం.

ఇయాల్లటి సందర్భం అస్తిత్వ ప్రకటన. అంతే బలంగా చరిత్ర నిర్మాణం. కాలాన్ని ఉజ్జ్వలంగా మలిచిన ఘట్టాలను ఋజువు పర్చుటం. కార్తులను కవిత్వంగా లిఖించిన సమయాలను ఎతిత చూపుటం. సుస్థిర పర్చుటం ఉల్లేఖనం ఈ పొద్దటి అవుసరం.

వారాల ఆనంద్ ముందుచూపుతో ఆపని తలపెట్టిండు. ఇక్కడి ప్రతిభామూర్తు లకు అద్దం పట్టిండు. “మానేరు గలగల” ఆనంద్ నిర్వహించిన శీర్షిక మంచి పూనిక యాభయి మంది రచయితల కళావిష్కారమిది అవటానికి కరీంనగర్ ప్రాంత కవిపరిచయమే కావొచ్చు. కానీ ఇది తెలంగాణ సాహిత్య పునర్నిర్మాణంలో మూల మలుపు. ఇదొక నమూన, వరంగల్ ప్రాంత కవిపండితులు గురించిన కోవెల సంపత్కుమార రచన ఇట్లాంటిదే. ఆనంద్ అభిరుచితో తపనతో ‘మానేరు గలగల’ వెలువరిస్తున్న జిల్లా వరకు చూసినా ఈ రచన సమగ్రం కాకపోవచ్చు. కానీ సరైన మార్గం. సరైన ప్రయత్నం. అన్ని జిల్లాల నుంచి జరుగవలసిన అవుసరమైన ప్రయత్నం. ఒక అభిరుచితోని అనుసరించ వలసిన తొవ్వ.

‘మానేరు గలగల’ను ‘తెలంగాణ రచయితల సంఘం’ ప్రచురిస్తున్నందుకు సంబురంగా వున్నది. అనుమతించినందుకు వారాల ఆనంద్‌కు అక్షరాల కృతజ్ఞతలు. పునర్నిర్మాణంలో దీని పరిమళం దీనికుంటది.

**13 మే 14** **తెలంగాణ రచయితల సంగం**

# లోపలి పేజీల్లో....

| | |
|---|---|
| లోపలి మనిషి | 1 |
| కవిత్వం, విమర్శ కలగలిసిన డా॥ అనుమాండ్ల భూమయ్య | 4 |
| ఎముడాల అన్నమయ్య | 6 |
| పండిత కవి పార్వెళ్ళ గోపాలకృష్ణ | 8 |
| నైజాం రాష్ట్ర తొలి శతావధాని శిరశినహళ్ కృష్ణమాచార్య | 10 |
| నిరంతర నవలా ప్రవంతి | 13 |
| మంథని స్మృతి గంగాలక్ష్మన్న, రాజేశ్వర్‌రావు | 16 |
| ఎర్రకుంకుమల 'సైరన్' సదాశివుడు | 18 |
| అక్షరాన్ని ఆలంబన చేసుకున్న ముద్దసాని రాంరెడ్డి | 21 |
| తొలితరం ఆధునిక కవులు | 23 |
| అభినవ పోతనకు అనుంగు శిష్యుడు అందె వెంకటరాజం | 25 |
| అలనాటి మహాకవి వెలిగందుల నారయ | 28 |
| విలక్షణ వ్యక్తిత్వము, కవిత్వమూ, వెరసి కొండలరావు | 30 |
| సాహితీ పోషకుడు కవి వెలిచాల కేశవరావు | 32 |
| తెలంగాణ పల్లెను కవితామయం చేసిన అచ్చి వేంకటాచార్యులు | 34 |
| పల్లె ఆత్మను పలికించిన కృష్ణమూర్తి యాదవ్ | 36 |
| జ్వాలా తోరణాన్ని కట్టిన గీట్ల జనార్దన్‌రెడ్డి | 39 |
| జనహితాన్ని కోరిన కవి ఎస్‌కె పిళ్లై | 41 |
| రైతును కావ్యనాయకున్ని చేసిన రైతువాల్మీకి<br>వానమామలై జగన్నాథాచార్యులు | 44 |
| కందపద్యం నుంచి కల్లోల గీతం దాకా... | 46 |
| మంచి ఆధ్యాపక కవి సత్యనారాయణరాజు | 48 |
| అర్థరాత్రి సూర్యుడు | 50 |
| వైద్యావర వెంకటరాజన్న అవధాని | 53 |

| | |
|---|---|
| భావ భౌతికవాది జె.బాపురెడ్డి | 55 |
| సమాజ హితాన్ని కాంక్షించిన మచ్చ వీరయ్య | 58 |
| హిందీ సాహిత్యానికి తెలుగు గవాక్షం | 61 |
| అవిశ్రాంత రచయిత రేగులపాటి కిషనరావు | 64 |
| హరికథ, పద్యకవిత వెరసి రాజశర్మ | 67 |
| అక్షర ఫిరంగి అలిశెట్టి | 70 |
| కళావాచస్పతి మురళీమోహనాచార్య | 73 |
| తొలితరం గేయ నాటక కర్త కందుల మల్లికార్జున్ | 75 |
| కవిత్వంలో దీపశిఖ కనపర్తి | 78 |
| హృదయవీణ మీటిన దూలం రామమూర్తి | 80 |
| అలనాటి జగిత్యాల కవి జైశెట్టి రాజయ్య | 82 |
| జనం నాలుక రామసింహ కవి వేదిక | 84 |
| కరీంనగర్ జిల్లా తొలి ఆధునిక కథకుడు జి. రాములు | 87 |
| భావుకత.తాదాత్మ్యత.ఆచరణ=ఎం.ఎస్.ఆర్. | 90 |
| సృజన, పరిశోధన కలగలిసిన ముదుగంటి సుజాతారెడ్డి | 93 |
| మన కాలపు వేమన సిద్దప్ప వరకవి | 96 |
| గొడగూచి కర్త వేదాంతం కాశీనాథం | 99 |
| కవితా దీపాన్ని వెలిగించిన సమతామూర్తి చొప్పకట్ల | 102 |
| సంస్కృత వాచస్పతి శ్రీభాష్యం విజయసారథి | 105 |
| భావావిష్కరణ 'బల్మూరి' బాణి | 107 |
| '27 వంసంతాల్ని' పలికించిన పురాద్ర | 109 |
| పల్లె పొలిమేరల్లో వికసించిన 'గులాబీల మల్లారెడ్డి' | 111 |
| కలం వీరుడు... పోరాట యోధుడు మేర మల్లేశం | 113 |
| ప్రక్రియ విస్తృతి మలయశ్రీ ప్రత్యేకత | 115 |
| సాహిత్యం, చరిత్రల సవ్యసాచి సంగనభట్ల | 117 |

# సాహిత్యమే అసలుతనమైన 'లోపలి మనిషి'



అపర చాణక్యుడు, సంస్కరణల రూపశిల్పి ఇలా ఎన్ని పదాలతో ఆయన్ని గురించి చెప్పమన్నా, మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధాని ఇలా ఎన్ని పదవులు ఆయన అధిష్టించినా వాస్తవానికి ఆయన 'లోపలి మనిషి' వేరు. అధికారం కంటే అజమాయిషీ చేయడం కంటే అధికంగా ఆయన భాషల్ని ప్రేమించాడు. చివరంటా సాహిత్యాల్ని ప్రేమిస్తూనే తన ఇన్‌సైడర్ రెండవ భాగాన్ని పూర్తిచేయకుండా వెళ్ళిపోయారు. ఆయన గురించి లోకానికి తెలిసిందానికంటే తెలియని లోపలితనము ఎక్కువేమోనని పిస్తుంది. ఆయన రాసినదానికింటే రాయని విషయాలే ఎక్కువేమోనని ఆయన రాసినవి చదివితే తెలుస్తుంది. అందుకే నేననుకుంటాను పి.వి. 'లోపలిమనిషి' వేరే ఉండి ఉంటాడని.

నిజానికి సనాతన సాంప్రదాయ కుటుంబంలో పుట్టిన పి.వి.కి సహజంగా చిన్ననాడే సాహితీ స్పర్శ తగిలింది. హైస్కూలులో చదువుకుంటున్న కాలం లోనే కీ.శే. గార్లపాటి రాఘవరెడ్డి శిష్యరికంతో పి.వి.కి పద్య కవిత్వంపై ఇష్టం పెరిగింది. ఆ తర్వాత పాములపర్తి సదాశివరావు, కాళోజి, బూర్గుల, దేవులపల్లి రామానుజారావు తదితరుల సాన్నిహిత్యంలో ఆయన సాహిత్యాభిరుచి పెరుగుతూ వచ్చింది. చిన్నప్పటి నుండే జనపదాల మీద, జానపద కళారూపాల మీద అత్యంత మక్కువ పెంచుకున్నారు పి.వి. ఆయన కుమార్తె సురభి వాణి మాటల్లోనే చెప్పుకుంటే పి.వి. మంచి గాయకులు, ఫోటోగ్రఫి సరదా. ఆయన గనక రాజకీయాల్లోకి రాకుండా వుండుంటే ఆయనకున్న విద్వత్తు, మేధస్సు దృష్ట్యా నోబెల్ బహుమతి సాధించేవారు.

పి.వి. నరసింహారవు కేవలం భాషలు నేర్చుకోవడమే కాదు చరిత్రని తత్వశాస్త్రాన్ని, భారతీయ ప్రాచీన వైదిక ఆధ్యాత్మిక అంశాల్ని అధ్యయనం చేశారు. ఆయన వాస్తవంలో ఆధునికుడు కాదు. ఆయనే ఒకచోట అంటాడు జాతీయ పునరుజ్జీవనను సక్రియ సృజన

శక్తిగా సాధించుకున్నప్పుడే మన ఆధునిక విజ్ఞాన శాస్త్ర వికాసాన్ని, ప్రగతిని ప్రాచీన సంస్కృతితో సమన్వయ పరుస్తూ ముందుకు సాగగలుగుతాము. స్వాతంత్ర్యాన్ని స్వావలంబ నను సహకారాన్ని బలపరుచుకొనగలుగుతాము. ఎన్నో వృత్తాలు, ద్విపదలు, గీతాలు రాశారు. జమిందారుల హైందవ ధ్వంసకా.. అంటూ కవిత రాశారు. మహాకవి గ్రేపై ఎలిజీ రాశారు. ఎదవనాగన్న పేరుతో కథనూ కొన్ని భావగీతాల్ని, షేక్స్పియర్ నాటకాలకు తెలుగు కథాసంగ్రహాలు రాశారు.

పి.వి. రాసిన తెలుగు, ఇంగ్లీషు కథలు ఎంతో పేరు తెచ్చుకున్నాయి. వాస్తవ వాదాలతో అవి సాహిత్య ప్రపంచం నుంచి విశేష ప్రశంసలు అందకున్నాయి. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో పి.వి. రాసిన 'గొల్ల రామవ్వ కథ', రామక్క అనే పోరాట యోధురాలు గురించి రాసిన కథ నేటికి తెలంగాణ తొలితరం సాహితి ప్రపంచంలో 'గొల్ల రామవ్వ' కథది విశిష్టమయిన స్థానం. పోతే ఆయన రాసిన మరో కథ 'మంత్రిగారు' కూడా విశిష్ట మయిందే. వాటికితోడు పి.వి. 1943లో నాటి బెంగాల్ కరువును నేపథ్యంగా తీసుకొని రాసిన ఇంగ్లీషు కథ, స్వాతంత్ర్యానంతర కాలంలో చెలరేగిన హిందూ, ముస్లిం ఘర్షణలను హింసాకాండను వ్యతిరేకిస్తూ ఆయన రాసిన 'బ్లూసిల్క్ సారీ' కథ కూడా మంచి కథలుగా పెరుపొందాయి. ఇంకా మంగయ్య అదృష్టం నవలికను, అనేక పీఠికలు, సమీక్షలు రాశారు.

ఆయన ప్రధానంగా రాసినవి అనువాదాలు. బహుభాషా కోవిదుడయిన పి.వి.కి తెలుగుతో సమానమయిన పాండిత్యం హిందీ, మరాఠీల్లో ఉండేది. అందుకే ఆయన ఆ రెండు భాషల్లోకి అలవోకగా అనువాదాలు చేశారు. సమీక్షలు, ముందు మాటలు రాశారు. కవి సామ్రాట్ విశ్వనాథసత్యనారాయణ రాసిన 'వేయిపడగలు' నవలను ఆయన హిందీ లోకి 'సహస్రఫణ్' పేర అనువదించారు. తెలుగులో మూల రచనకు ఎంత పేరు ప్రఖ్యాతులు న్నాయో హిందీ అనువాదం అదే స్థాయిలో దేశవ్యాప్తంగా మన్ననలు అందుకుంది. 1971లోనే కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 'నేను ప్రగతివాదిగానే వేయి పడగలు అత్యుత్తమ గ్రంథమని అర్థం చేసుకున్నాను. విశ్వనాథ వారి రచనలన్నింటిని వీలయినంత వరకు హిందీలోకి అనువదిస్తాను అన్నారు. కాని అది సాధ్యపడలేదు.

ఇంకా మరాఠీ రచయిత హరినారాయణ్ ఆప్టే రాసిన 'పన్ లక్షాత్ కోణ్‌మేతో' నవలను 'అబల'పేర తెలుగులోకి అనువదించారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహిత వి.ఎస్. ఖండేకర్ హిందీ నవల యయాతిని ఆయన తెలుగులోకి అనువదించారు. ఇంకా శ్రీమతి లలితా శాస్త్రి రాసిన 'మేరుపది మేదేదేవ్' ఆత్మకథను కూడా తెలుగులోకి అనువాదం చేశారు. ఇంకా పివి చేసిన సాహిత్య ప్రసంగాలు, వివిధ సందర్భాలలో రాసిన పుస్తక

సమీక్షలు, పలుపుస్తకాలకు ఆయన రాసిన పీఠికలు మంచి సాహిత్య విలువను కలిగి వున్నాయి. జ్ఞానపీఠ అవార్డుల్ని అందుకున్న పలు పుస్తకాలకు ఆయన ముందు మాటలు అనంతరం ఇంగ్లీషు, హిందీ భాషల్లో సమీక్షలూ చేశారు. పి.వి. సోదరుడు మనోహర్‌రావు రాసిన కైలాస దర్శనం పుస్తకానికి రాసిన ముందు మాట గొప్ప భావస్ఫోరకంగా వుంది. పత్రికారచ యితగా కూడా పి.వి. తన ముద్రను చాటుకున్నారు. 1945–52 సంవత్సరాల మధ్యకాలం లో వరంగల్ నుండి వెలువడిన 'కాకతీయ' పత్రికలో పి.వి.ది ప్రధానపాత్ర. పాములపర్తి సదాశివరావు సంపాద కత్వంలో వెలువడ్డ ఆ పత్రికలో సదాశివరావుతో కలిసి జయవిజయ పేరుతో అనేక వ్యాసాలు రాశారు. తర్వాతి కాలంలో పి.వి. పలువురు రాసిన గ్రంథాల్ని అంకితం తీసుకుని కృతిభర్తగా కూడా నిలిచారు. 1969లో విశ్వనాథ రాసిన సాహిత్య సురభి, 1973లో కొత్త రాజిరెడ్డి రాసిన 'ఇందిరా విజయం' బుర్ర కథను, 1980లో వానమామలై జగన్నాథాచార్యులు రాసిన 'రైతు రామాయణం గ్రంథాన్ని పి.వి. అంకితం తీసుకున్నారు.

ఇదిలావుంటే మొదట్నుంచీ సాహిత్య వేత్తలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న పి.వి. 1996లో ప్రధాని పదవినుంచి వైదొలగిన తర్వాత తన ఆత్మ చరిత్రాత్మక కథాత్మక రచన 'ది ఇన్‌సైడర్' రాశారు. భారత రాజకీయాల లోపలి 'ఆత్మ'ని ఇన్‌సైడర్ ఆవిష్కరిం చింది. వాస్తవాల్ని తన అనుభవాల్ని రంగరించింది. వాస్తవాల్ని తన అనభవాల్ని రంగరించి రాసిన ఈ నవలలో కొంత కథ మరి కొంత ఊహ కలగలిసిపోయి సాగుతుంది. భారత దేశ రాజకీయ స్థితిని హృద్యంగా చిత్రించింది. సున్నిత హాస్యంతో సులభ శైలిలో సాగే 'ఇన్‌సైడర్' బాగా చదివిస్తుంది. 50 ఏళ్ళ భారత రాజకీయ చరిత్ర సారాంశాన్ని మన ముందుంచుతుంది. ఇందులోని ప్రధాన పాత్ర ఆనంద్ అనుభవాల్లో అధికశాతం పి.వి. అనుభవాల్లోంచి తీసుకున్నవే. భారత రాజకీయాల్ని ప్రభావితం చేసిన అత్యంత ముఖ్యమైన సందర్భాల్లో కీలక నిర్ణాయక వర్గంలో సభ్యుడిగా వున్న పి.వి. ఆయా కాలాల స్థితిని పాలక వర్గపు లోతుపాతుల్ని ఇన్‌సైడర్‌లో చిత్రించారు. దాన్ని కె.భాస్కరం 'లోపలిమనిషి' పేర తెలుగులోకి అనువదించారు. రెండూ విశేషంగా పాఠకుల్ని ఆకట్టుకున్నాయి. ఇన్‌సైడర్ రెండవ భాగాన్ని రాయడానికి పూనుకున్న పి.వి. 650 పేజీలు పూర్తి చేశారు. ఇంకా 150 పేజీలు రాసి ఉంటే అది పూర్తి అయ్యేది. కాని ఇంతలోకే అనారోగ్యం ముంచుకువచ్చి ఆయన వెళ్ళిపోయారు. తెలుగు సాహితీ ప్రపంచంలో తనకొక స్థానాన్ని నిలుపుకొని, మరొక శూన్యాన్ని మిగిల్చి వెళ్ళిపోయారు. పి.వి. రచనలన్నింటినీ ఒక చోట చేర్చి సమగ్ర సంపుటాల్ని వెలువరించాల్సి ఉంది. అదే ఆయనకు నివాళి.

# కవిత్వం, విమర్శ కలగలిసిన డాక్టర్ అనమాండ్ల భూమయ్య



'నన్ను నాకెరుక పరుచునా యటంచు
పలుకుటేమాని చెట్టునై నిలిచినాను'
'నేను చెట్టునై ఇటపుట్టి నిలిచినంత
వచ్చి తలపైన కాకులు రాలి అరచే'

అంటూ ప్రతీకాత్మకంగా ఆత్మశోధన చేసుకున్న కవి డాక్టర్ అనుమాండ్ల భూమయ్య.

'బ్రతికి బట్ట గట్టుట గూర్చి బ్రతుకు గూర్చి
మనుషులెందరో నేర్పిరి మతములెన్నో
నేర్పెను, చదవులెన్నెన్నో నేర్పె కాని
నేను నేనుగా నుండుట నేర్పలేదు'

అంటూ కూడా భావనాత్మకంగా డాక్టర్ భూమయ్య తనను తాను ఆవిష్కరించు కున్నాడు. 'అగ్నివృక్షం'లో

విమర్శకుడు, పరిశోధకుడు, కవి అయిన డాక్టర్ అనుమాండ్ల భూమయ్య విద్వత్కవిగా లబ్ద ప్రతిష్టుడు. కరీంనగర్ జిల్లా వెదురుగట్టకు చెందిన భూమయ్య కాకతీయ విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. తెలంగాణ తొలితరం ఆధునిక కవుల కవితా సంపుటి గోలకొండ కవుల సంచికను గురించి విశ్లేషనాత్మకమయిన భావ విపంచిక రాశారు. 1949లో జన్మించిన అనుమాండ్ల భూమయ్య నాయని సుబ్బారావు కృతులు అన్న అంశంపైన ఎంఫిల్, కొరవి గోపరాజు సాహిత్య విశ్లేషణ అన్న పరిశోధనకు డాక్టరేటు పట్టాను పొందారు. కవిగా డజనుకు పైగా కావ్య సంకలనాలు వెలువరించారు. ఆయన రాసిన వాటిలో వేయినదుల వెలుగు, వెలుగున గల హంస లాంటివి తేటగీతి, ఆటవెలది పద్యాల్లో రాశారు.

చెట్టునెక్కితి కానరావు గుట్ట నెక్కితి/కానరావు, శాస్త్రములను తిరగవేసితి/కానరావు, స్తోత్రముల స్తుతించితి కానరావు/అమ్మా యంటిని కంటి దేవి నిన్ను అంటూ వ్యర్థ పదం

ఒక్కటి లేకుండా ప్రతిభావంతంగా రాశారాయన. ఇలా భక్తి ప్రవృత్తులతో కవిత్వం రాసిన భూమయ్య సాంప్రదాయ విద్వత్కవిగా పేరుగడించారు.

అగ్నివృక్షం, జ్వలిత కౌసల్య, చలువ పందిరి ఆయన ఇతర కావ్యాలు, పరిశోధకుడిగా ఆయన 40కి పైగా రిసర్చ్ పేపర్లు సమర్పించారు. గంద్ర లక్ష్మణరావు సహా పది మంది అభ్యర్థులకి డాక్టొరల్ సూపర్‌వైజర్‌గా, పది మందికి పైగా ఎంఫిల్ గైడ్‌గా వ్యవహరించారు.

ఆయన రాసిన పరిశోధనా గ్రంథాల్లో నాయని సుబ్బారావు కృతులు, కొరవి గోపరాజు సాహిత్య విలక్షణత, వేయి పడగలు ఆధునిక ఇతిహాసం, వ్యాస భారతం, ఆద్యుడు కట్టమంచి, మాలపల్లి అభ్యుదయ మహాకావ్యం' తెలంగాణ భావ విపంచిక–గోలకొండ కవుల సంచిక లాంటివి విశేష ప్రాచుర్యం పొందాయి. అనుమాండ్ల భూమయ్య రాసిన 'వెలుగు నగల హంస' ఇంగ్లీషులోకి అనువదించబడింది.

పరిశోధకుడిగా, కవిగానే కాక అనుమాండ్ల భూమయ్య విద్యా విషయాల్లో కూడా డిగ్రీ, పీజీ స్థాయి విద్యార్థుల కోసం పలు రచనలు చేశారు. పీజీస్థాయి విద్యార్థుల కోసం క్లాసికల్, మాడర్న్ పొయెట్రీలతోపాటు విమర్శపై కోర్సు రచనలు చేశారాయన. ఎన్నో జాతీయ సెమినార్లల్లో పాల్గొన్న అనుమాండ్ల భూమయ్య తానే స్వయంగా రెండు రిసర్చ్ ప్రాజెక్టులు పూర్తి చేశారు. అంతేకాదు విశ్వనాథ 'వేయిపడగలు' గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించారు.

యూనివర్శిటీ స్థాయిలో అధ్యాపకుడిగా పేరుగడించిన అనుమాండ్ల భూమయ్య సాహిత్య ప్రపంచంలో కూడా అనేక అవార్డులు అందుకున్నారు. ఆయన వేయినదుల వెలుగు కావ్యానికి తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం, గరికపాటి సాహిత్య పురస్కారం, 'వెలుగు నగల హంస' కావ్యానికి తంగిరాల వేంకటకృష్ణ సోమయాజీ సాహిత్య పురస్కారం, తడకమడ్ల సాహిత్య పురస్కారం అందుకున్నారు. తన అగ్నివృక్షం పుస్తకానికి సినారె అవార్డును పొందారు. భూమయ్య. ఇంకా వానమామలై వరదాచార్య సాహిత్య పురస్కారం, కుమారి రచన స్మారక సాహిత్య పురస్కారం సహృదయ సాహిత్య పురస్కారం లాంటి ఎన్నో గౌరవాల్ని అందుకున్నారు.

'ఒకడు పండించె, ఒక మహర్షి
కవిత పండించె, ఇట్లె యుగ యుగాలుగ
ఎట్టి పంట పండెనో వాని ఎల్లము బీజముల నెడదలో నిలుపుకున్న భూమికను'

అంటూ ఎన్నో జీవన సత్యాలతో కవిత్వం రాసి, పరిశోధన విమర్శ రంగాల్లో తనదైన స్థానాన్ని పదిల పర్చుకున్న స్నేహశీలి అనుమాండ్ల భూమయ్య తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేశారు.

# ఎముడాల అన్నమయ్య

## మామిడిపల్లి సాంబశివ శర్మ

జాగ్రుహిత్వం మహాదేవ! జాగృహిత్వం వృషధ్వజ!
జాగృహిత్వ ముమానాథ! జగతాం మంగళంకురు!

అంటూ ప్రతి ఉదయం వేములవాడ రాజ రాజేశ్వరాలయంలో దేవుడిని మేల్కొలు పుతూ, పుర వీధుల్లోనూ జనం గుండెల్లోనూ గింగురుమనే సుప్ర భాత గీతాన్ని రచించి గొప్ప ప్రతిభను కనబర్చిన 'మధురకవి' శ్రీ మామిడిపల్లి సాంబశివశర్మ. 'లేంబాళ వాటిక విభోతవ సుప్రభాతం' అనే మకుటంతో సాగే ఈ సుప్రభాతం అనేక దశాబ్దాలుగా దేవస్థానం వారే కాక, ఆకాశవాణి కేంద్రంలో కూడా ప్రసారమవుతున్నది. సాంబశివ తన కవిత్వాన్ని, జీవితాన్ని వేములవాడ రాజన్నకి అంకితం చేసి వేములవాడ అన్నమాచార్యగా పేరు గడించారు. ఆయన సుప్రభాత రచన భక్తి రసపూరితమై గొప్ప కవితా పటిమతో భక్తుల్ని విమర్శకుల్ని ఆకట్టుకుంటున్నది. ఆయన భాషకు ప్రత్యేక వాఖ్యానం అవసరం లేదు. ఆయనది పాడడానికి అనకూల మయిన శైలి, మంచి ఆది, అంత్య ప్రాసలతో సాగి పో తుంది. అంతేకాదు దేవతల చారిత్రక అంశాలు కూడా అక్కడక్కడా స్పృషిస్తారు. సాంబశివ రాసిన వేములవాడ సుప్రభాతంలో 77 శ్లోకాలు, మేలుకొలుపు, రాజేశ్వర దండకం ఉన్నాయి. ముక్తేశ్వర సుప్రభాతంలో 45 శ్లోకాలున్నాయి. అంకిత భావంతో గొప్ప కవితా శక్తితో సాగే ఆయన రచనలు కేవలం దైవస్తుతి, భక్తి మార్గాలకే పరిమితం కాకుండా స మాజాన్ని, మనుషుల మనస్తత్వాల్ని ఆవిష్కరిస్తూ 'లోభసంహారం' అనే 51 పద్యాల అధిక్షేప కావ్యం రాశారు. వేదనను రంగరించి కన్నీటితో ఈ రచన చేసినట్టు ఇది చదివితే తెలు స్తుంది. సామాజిక ఆర్థిక స్థితి కవి వేదన 'లోభసం హారం'లో కనిపిస్తుంది. 'కనక వర్షమ్ము మాగుడి కడపలోన, నెల్లవేళల గురియునదేమో కాని ఒక్క చినుకయిన బడదు మా మొగము మీదన, కవుల కింతియె కాబోలు కలియుగాన అంటూ కవుల స్థితిని లోభసంహారంలో సాంబ కవి చెబుతారు. టక్కరి సీట్లు, వాని కడ దంబము చూపెడి సీట్లు, అంగడినే వెక్కస మైన రేట్లు నిరుపేదలకే పలుపాట్లు, సేద్యముం జక్కగ జేయువారికి ముసాల కరెంటుల కోత లిట్లు, కార్లెక్కి తిరుగు పాలకుల ఇండ్ల కచేర్ల గెటౌట్లు– దైవమా

అంటూ సమాజంలో నిరుపేదలకు, రైతులకు ఎదురవుతున్న స్థితిని తన కవితాధారతో సాంబకవి ఉన్నది ఉన్నట్టు చెబుతూ పోతారు. సిరులు దాచుక యెంగిలిచేత కాకి వెళ్ళియ నలేని ధనికులు, ధర్మమడుగంటి సత్యమ్ము దారితప్పి, న్యాయమడవిలో బడియెనయము సెడియె, త్యాగము నశించే' ఇట్లా సాంబకవి పాటాలు కఠిన వాస్తవాల్ని సూటిగా చెబుతూ ముందుకు సాగుతాయి. ఇలా ఒకచేత దైవకీర్తన, మరోచేత సామాజిక ఆవిష్కరణ చేసిన మామిడిపల్లి సాంబకవి 1920 జూన్ 28న జన్మించి 1988 జనవరి 9న దివంగతు లయ్యారు. సంస్కృత ఆంధ్రభాషల్లో సమానంగా కవిత్వం చెప్పిన సాంబకవి అసాధారణ ధారణాశక్తి గలవారు. అష్టావధానిగా పేరు తెచ్చుకున్నారు. అయిదు భాషల్లో నిష్ణాతులు. 'అతడు నటిస్తే నక్షత్రాలు కనురెప్పలార్పుతూ చూసేవి గళమెత్తితే శ్రావణజలధారలు వేములవాడ వీధుల్లోకి దిగి వచ్చేవి' అని సి.నారాయణరెడ్డి అభిప్రాయపడతారు. రాజరాజే శ్వర నాట్యమండలి పౌరాణిక నాటకాల్లో సాంబకవి అనేక పౌరాణిక పాత్రలు పోషించడంతో పాటు సంగీత, దర్శకత్వ బాధ్యతల్ని కూడా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడిగానూ, వేములవాడ ఆలయ ఆస్థాన కవిగానూ పనిచేశారు. విద్యకు సంబంధించిన ప్రభుత్వ పట్టాలేవీ లేకున్ననూ 1950 నుంచి అనేక ఏళ్ళ పాటు ఆకాశ వాణిలో కార్యక్రమాలు ఇచ్చారు. హిందీ ప్రచారోద్య మంలో సాంబకవి హిందీ గేయాలు రాసి ప్రసంగాలు చేసి పాలుపంచుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడయిన సాంబకవి స్థానికంగా గ్రంథాలయం నిర్వహించడంతోపాటు కాకతీయ పత్రికకు విలేకరిగా కూడా పనిచేశారు. నటరాజ కళానికేతన్, కళాభారతి, భారతీసాహితి సమితి, రాజరాజేశ్వర కళా సాహితీ, సారస్వత జ్యోతి మిత్ర మండలి తదితర సంస్థలచే సత్కరించబడి గౌరవాలు అందుకున్నారు. 'మధురకవి' బిరుదుల్ని అందుకున్న సాంబకవి ఇంకా బాసర సరస్వతీ సుప్రభాతం, కరీంనగర్ గౌరీ శంకర సుప్రభాతం, జయశ్రీ (1953) కావ్యం ముక్తాహారం (1949), మధుర ఝుంకారం (1949), భక్తి గీతాలు (1966), సుందరకాండ, బాలకాండ తదితర రచనలు ముద్రించబడ్డాయి. ఇంకా ముద్రితం కాని రచనలు కొమురవెల్లి మల్లన్న, బెల్లంపెల్లి రామచంద్ర, బెజ్జంకి నృసింహ, సికింద్రాబాద్ మహంకాళి సుప్రభాతాలు, అనేక బుర్రకథలు, హరికథలు ఉన్నాయి. సాంబకవి రాసిన వేములవాడ, కాళేశ్వర, శంకరాచార్య సుప్రభాతాలను జతకూర్చి ఆయన కుమారుడు సంస్కృత పండితుడు మామిడిపల్లి రాజన్న ఇటీవలె వెలువరించారు. తండ్రి పట్ల ఆయన రచనల పట్ల రాజన్న చూపిస్తున్న శ్రద్ధ, అవి వెలుగు చూడడానికి పడ్డ శ్రమ అభినందనీయమైనది. 'వేములవాడ అన్నమాచార్య'గా కృషి చేసిన మామిడిపల్లి సాంబశివ శర్మ రచనలన్నీ వెలుగుచూసి మరింత వ్యాప్తిని పొందాల్సిన అవసరం వుంది.

# పండిత కవి పార్వెళ్ళ గోపాలకృష్ణ



శాక్తేయ గ్రంథాల్లో విశిష్టస్థానం పొందిన 'సౌందర్య లహరి' గ్రంథాన్ని సరళ సుందర శైలిలో, శబ్ద కాఠిన్యానికి దూరంగా తేట తెలుగు పదములతో సాగే మంచి అను వాదాన్ని రాసిన పండిత కవి పార్వెళ్ళ గోపాలకృష్ణ. భక్త కవిగా, సాంప్రదాయపు పార్శ్వానికి చెందిన ప్రతి భావం తుడిగా నిలిచిపోయారు. ఆశవుగా కవిత చెప్పడం అవ ధానం చేయడం ఆయనకు అభిమాన విషయాలు. 1970-71లో నేను గంజ్ స్కూల్ 9వ తరగతి చదువుతున్నప్పుడు పార్వెల్లగారి పాఠాలు తెలుగు పాఠాలు వినడమే కాకుండా క్లసులోనే ఆశువుగా పద్యాలు రాసి వినండిరా అంటూ వినిపించగా ఆశ్చర్యపడ్డ అధృష్టం నాది. అంతలోనే పద్యం రాసి వినిపించే ఆయన శక్తిని ఆరాధనతో చూసిన వయసది. తర్వాత 1981-82లో కాలేజీలో ఆయనతో కలిసి పనిచేసే అవకాశము కలిగింది. శిశ్యుడిని సహచరుడిగా ఆయన స్వీకరించిన తీరు గొప్పది. అప్పటికీ ఎప్పటికీ విద్వత్తు మూర్తీభవించిన ఆయన రూపం గాంభీర్యాన్ని నింపుకున్న నవ్వు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. పార్వెల్ల రాసింది చాలా ఎక్కువే అయినా ముద్రిత కృతులు మూడు. 1968లో ప్రచురించిన 'వాసంతి', 1985 లో వెలువరించిన 'పంచముఖాంజనేయం, ఆంధ్రపద్యానువాదం సౌందర్యలహరి' 1987లో వెలువడింది. ఇంకా ఆయన నానార్థ రత్న మంజూష, వర్ణ విలాపము, వేణూదయము, కళ్యాణవాణీ, స్వప్నములు మొదలైన 28 అముద్రిత రచనలు చేశారు. చొప్పదండి మండలంలోని చాకుంటలో 1937 జూలై 31న జన్మించిన పార్వెళ్ళ గోపాలకృష్ణ తెలుగులో ఎంఎ చేసి పాఠశాలలో ఉపాధ్యాయు లుగా, కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు. ఆయన రచనలు భక్తి ప్రధాన మైనప్పటికీ లోక విమర్శ, అన్యాయాల్ని ఖండిస్తూ కూడా రచనలు చేశారు. పార్వెళ్ళ మొదటి ముద్రిత కావ్యం 'వాసంతి' 48 పజీల ఈ గ్రంథంలో వివిధ శీర్షికలుగా చివరి పేజీల్లో చంద్రశేఖరా..! పద్యాలు ఉన్నాయి. రిదంస శీర్షికలో మిలమిలలాడు కాంతుల మోము, చీకటి దాడిన కురులు, కాటుక పిట్టలుగా కనులు, కుఖముక్వాలిగా ఉన్న చెలితో, వెన్నెల నిండిన జగాన మలయానిల సుఖస్పర్శన యోగసమాధి పొందడం ఈ కవి కాంక్షించాడు. ఈ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Maneru+Gala+Gala**

* * *